జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 10-08-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 95 పేజీలు: 8 వెల : రూ.7



# ఎమ్మెల్సీ దువ్వాడ.. ఇంటి కథా చిత్రం

- * ఎమ్మెల్సీ ఇంటి వద్ద హైడ్రామా
- * గేటు తాళాలు పగులగొట్టిన భార్య, కుమార్తె
- * దువ్వాడతో వాణి వాగ్వాదం
- * వాణి మీదకు దూసుకొచ్చిన ఎమ్మెల్సీ
- * అడ్డుకున్న పోలీసులు
- * భార్య, పిల్లలతో సంబంధం లేదంటున్న శ్రీనివాస్
- * అక్రమ సంబంధం పెట్టుకున్నాడంటున్న వాణి
- * దువ్వాడ, నేను స్నేహితులం అంటున్న మాధురి
- * రెండు రోజులుగా దువ్వాడ ఇంటి వద్ద రచ్చరచ్చ
- * రచ్చకెక్కిన దువ్వాడ ఇంటి గుట్టు





**శ్రీకాకుళం క్రైం/టెక్కలి, ఆగస్టు 9 (వార్త):** వైసీపీ నేత, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఇంటిగుట్టు రచ్చకెక్కింది. భార్య, భర్తల మధ్య జరుగుతున్న పోరు రోడ్డుకు ఎక్కింది. ఎమ్మెల్సీ ఇంటి వద్ద హైడ్రామా నెలకొంది. గురువారం అర్ధరాత్రి దువ్వాడ కుమార్తె హైందవి టెక్కలిలో శ్రీనివాస్ నూతనంగా నిర్మించిన ఇంటి వద్ద కారులో నాన్న కోసం పడిగాపులు కాసిన విషయం తెలిసిందే.

అయితే శుక్రవారం రాత్రి అక్కవరం సమీపంలో దువ్వాడ శ్రీనివాస్ ఇంటికి పెద్దకుమార్తె హైందవితో వాణి వెళ్లారు. గేటుకు ఉన్న తాళం వేసి ఉండడాన్ని గమనించి, వాటిని బద్దలు గొట్టి లోపలకు వెళ్లారు. ఇంటి లోపల ఉన్న దువ్వాడ శ్రీనివాస్‌తో పాటు సోదరుడు శ్రీధర్ బయటకు వచ్చారు. ఈ సందర్భంగా వాణి, శ్రీనివాస్‌ల మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది.

అంతకుముందే టెక్కలి సీఐ పైడయ్య పెద్దఎత్తున పోలీసులతో చేరారు. పోలీసులు దువ్వాడను ఆపుతున్నప్పటికీ ఇంటి నిర్మాణానికి వినియోగించే గ్రానైట్ రాడ్‌ను తీసుకుని ఆమెపై దాడికి యత్నిస్తూ దూసుకెళ్లారు. అయితే పోలీసులు వారిద్దరిని అడ్డుకున్నారు.







## ఆ ఇద్దరు మా ఇంటి పరువు తీశారు: వాణి

శుక్రవారం ఉదయం శ్రీనివాస్ కుమార్తె హైందవితో పాటు భార్య వాణి మీడియాతో మాట్లాడారు. మాధుని అనే వివాహిత శ్రీనివాస్‌ను వలలో వేసుకుందని, దీనివల్ల మా కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయని కన్నీరుమున్నీరయ్యారు. వ్యక్తిత్వం లేని ఆయన వైఖరితో కుటుంబమే కాదు.. నమ్ముకున్న కార్యకర్తలు, ప్రజలు, పార్టీ రోడ్డున పడిందని ఆరోపించారు. వేరే మహిళతో అక్కవరం వద్ద నిర్మించిన ఇంట్లో ఉంటూ తమ గౌరవాన్ని, రాజకీయ జీవితాన్ని మంటగలిపారని మండిపడ్డారు. చాలా రోజుల నుంచి ఓపిక పట్టామని, గతంలో అప్పటి సీఎం జగన్‌కు పరిస్థితి వివరించినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు వరకు పలాసలోనే ఉండే దువ్వాడ శ్రీనివాస్ ఎన్నికల సమయంలో ఇక్కడకు వచ్చారని, ఎన్నికలయ్యాక ఆయనతో ఆమె అదే ఇంట్లో కలిసి ఉంటున్నారని వాపోయారు. తండ్రితో మాట్లాడేందుకే తన కుమార్తెలు హైందవి, నవీన గురువారం అక్కవరం సమీపంలోని ఆయన ఇంటికి వెళ్లారని చెప్పారు. మధ్యాహ్నం 3 నుంచి అర్ధరాత్రి 2 గంటల వరకు కుమార్తెలు వేచి ఉన్నా తలుపు తీయకుండా గేట్లు వేసి, లైట్లు ఆపేసి ఎందుకు దూరం పెట్టారో చెప్పాలన్నారు.

## దువ్వాడ.. నేను స్నేహితులం



ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు, తనకు మధ్య ఉన్నది స్నేహమే తప్ప మరేమీ కాదని టెక్కలి వైసీపీ నాయకురాలు డి.మాధురి మీడియాకు వివరించారు. తన భర్త మెరైన్ ఇంజినీరుగా పనిచేస్తున్నారని, ముగ్గురు చిన్న పిల్లలున్నారని చెప్పారు. వాణి తనపై లేనిపోని నిందలు వేసి రోడ్డుమీదకు లాగుతున్నారని, దీనిపై కోర్టులో పరువు నష్టం కేసు వేస్తానన్నారు. దువ్వాడ శ్రీనివాస్, వాణిల మధ్య విభేదాలుంటే వారు తేల్చుకోవాలన్నారు. తనను దువ్వాడ వద్ద ఉండాలని వాణియే చెప్పిందన్నారు.



## ఆస్తి కోసమే కుట్ర: దువ్వాడ

తనకు, భార్యకు కొన్నేళ్ల నుంచి వివాదాలు ఉన్న మాట వాస్తవమని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ తెలిపారు. రెండేళ్లుగా తామిద్దరు వేర్వేరుగానే ఉంటున్నామని చెప్పారు. వాణి దగ్గరుండి పిల్లలను తనపైకి ఉసిగొల్పుతోందన్నారు. ఆస్తి కోసం డ్రామా ఆడుతోందన్నారు. డైవర్స్ తీసుకునే విషయమై నోటీసును పంపిస్తున్నానన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## ఎమ్మెల్యే బగ్గును కలిసిన సీఐ

పోలాకి, ఆగస్టు 9 (వార్త): నరసన్నపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జెర్రిపోతుల శ్రీనివాసరావు శుకవ్రారం ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తి గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని, ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని ఆయనకు సూచించారు.

# గంజాయ్..ఎంజాయ్

■ మత్తుకు బానిసలవుతున్న యువత ■ పెడదారి పడుతున్న వైనం ■ కళాశాలలు, నిర్మానుష్య ప్రదేశాలే అడ్డాలు

(ఆమదాలవలస)

ఆమదాలవలస పట్టణ యువత చెడు వ్యసనాలకు గురవుతున్న విషయం ఆందోళన కలిగిస్తోంది. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అడ్డాగా.. యువత గంజాయి, ధూమపానం, మద్యం సేవిస్తూ వాటికి బానిసలుగా మారుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో కూడా ఇదే పరిస్థితి నెలకొన్నట్లు సమాచారం. విద్యాలయాలు దేవాలయాలతో సమానమంటారు.





కానీ ఇవే ప్రధాన కేంద్రాలుగా చేసుకొని యువత తమ బంగారు భవిష్యత్‌ను పాడు చేసుకోవడం విచారకరం. వీరిలో 13, 14 ఏళ్ల బాలురు కూడా ఉండడం మరింత బాధాకరం. ఈ విషయంపై ఇటీవల పోలీసులు దృష్టి సారిస్తున్నారన్న విషయం తెలిసిన కొంతమంది పట్టణ శివారు ప్రాంతాలైన చెరువుల వైపు, తాండ్రాసి మెట్ట కొండ ప్రాంతం వైపు వెళ్లి అక్కడ వీటిని సేవిస్తున్నట్టు సమాచారం. కావున పోలీసులు ఆ ప్రాంతాల వైపు కూడా దృష్టి సారించి..చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## గర్భిణులకు సీమంతాలు

జలుమూరు, ఆగస్టు 9(వార్త): జలుమూరు మండలం అచ్యుతాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం స్థానిక సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణులకు ఘనంగా సీమంతాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి తాడేల శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాలనంతరం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.

## శ్రీముఖలింగేశ్వర ఆలయంలో శ్రావణ పూజలు



జలుమూరు, ఆగస్టు 9(వార్త): జలుమూరు మండలం శ్రీముఖలింగేశ్వరస్వామి ఆలయంలో శ్రావణమాసం మొదటి శుక్రవారాన్ని పురస్కరించుకొని మహిళలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక ఆలయంలో ఉన్న వారాహి అమ్మవారి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మాట్లాడుతూ శ్రావణమాసం నాలుగు శుక్రవారాల్లో శ్రీముఖలింగేశ్వర స్వామి సన్నిధిలో ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

# నేనున్నానని..!

● సమస్యలపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే గొండు శంకర్
● కోకా వారి జూనియర్ కళాశాల విద్యార్థులకు భరోసా
● పాఠ్య పుస్తకాల పంపిణీ



గార, ఆగస్టు 9 (వార్త): కళింగపట్నంలోని కోకా వారి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఎమ్మెల్యే గొండు శంకర్ శుక్రవారం పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కాలేజీ అభివృద్ధికి సంబంధించిన విషయాలపై స్పందించారు. అదనపు గదులు, విద్యుత్ సదుపాయం, స్టేషనరీ తదితర సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సింగుపురం రూట్‌లో బస్సు కావాలని విద్యార్థులు కోరగా, వెంటనే స్పందించి తక్షణమే ఆర్టీసీ డిపో1 మేనేజర్‌కి ఫోన్ చేసి, తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించగా, డిపో మేనేజర్ సానుకూలకంగా స్పందించారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, టీడీపీ జిల్లా వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి పాట్నారు కృష్ణమూర్తి, కె.మత్స్యలేశం సర్పంచ్ బుడ్డా లలిత ఎర్రన్న, కళింగపట్నం సర్పంచ్ ప్రతినిధి తమ్మిన రాజు, ఎంపీటీసీ సభ్యుడు కిలుగు అప్పలనాయుడు, తెలుగుదేశం నాయకులు వెంకటప్పారావు, పాట్నారు వైకుంఠ రావు, టీఎస్ఎన్ ప్రసాద్, కల్లి యారన్న రెడ్డి, తోణంగి రావు, జేసీ దేవదాసు, బొంది దాలప్ప, మైలపిల్లి శివ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నీలమణి అమ్మవారి ప్రతిష్ఠా మహోత్సవాలు



జలుమూరు, ఆగస్టు 9(వార్త): జలుమూరు మండలం పెద్దదూగాం గ్రామంలో నీలమణి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలను ఘనంగా చేపడుతున్నారు. స్థానిక వేద పండితులు మావుదూరి జగదీష్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ, గ్రామ పెద్దల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం మొదటి శుక్రవారం సందర్భంగా గణపతి పూజ, పుణ్యాహవచనం, మండపారాధన, జలాధివాసం, ధాన్యాధివాసం, శాంతి హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారులంతా సమన్వయంతో అభివృద్ధి చేయాలి



మందస, ఆగస్టు 9 (వార్త): అధికారులంతా సమన్వయంతో పనిచేసి, ఆయా మండలాలను అభివృద్ధి పథాన నడిపించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ అన్నారు. ఈమేరకు శుక్రవారం ఆయన మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. వంద రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యాన, విద్యాశాఖాధికారులు సక్రమంగా పని చేయాలని, ప్రణాళికబద్ధంగా ముందుకెళ్లాలన్నారు. సోషల్, బీసీ, ట్రైబల్, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్‌హాస్టల్స్, రెసిడెన్సియల్ తదితర హాస్టల్స్‌నుసమస్యల్లేకుండా నడపాలన్నారు. డ్రాపౌట్స్ ఉండకూడదని, శత శాతం అటెండెన్స్ ఉండేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మద్దిల కృష్ణమూర్తి, ఎంపీడీవో అరసాడ రఘుపతిరావు, ఎంఈవోలు ఎం.లక్ష్మణరావు, ఎం.భాస్కరరావు, ఐసీడీఎస్ పీవో కె.వసుంధరాదేవి, పలు శాఖల అధికారులు, ఉద్యోగులు, వెల్ఫేర్ అసిసెంట్లు పాల్గొన్నారు.

## సీఐగా శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ

నరసన్నపేట, ఆగస్టు 9(వార్త): నరసన్నపేట సీఐగా జె.శ్రీనివాసరావు బాధ్యతలను చేపట్టారు. శుక్రవారం స్థానిక సర్కిల్ ఆఫీసులో ఇటీవల సీఐగా పని చేసిన బి.ప్రసాదరావు నుంచి చార్జి తీసుకున్నారు. నరసన్నపేట, పోలాకి, జలు మూరు, సారవకోట ఎస్ఐలు అశోక్‌బాబు, సత్యనారాయణ, మధుసూదనరావు, అప్పారావు ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ శ్రీని వాసరావు మాట్లాడుతూ విధుల నిర్వహణలో ప్రతి ఒక్కరూ తనకు సహకారం అందించాలని కోరారు.



# వాసుదేవుని సన్నిధిలో రాజ్యలక్ష్మీదేవికి నీరాజనం

■ భక్తి, శ్రద్ధలతో శ్రావణ శుక్రవారం పూజలు
■ మందసలో వెల్లివిరిసిన ఆధ్యాత్మికత







మందస, ఆగస్టు 9 (వార్త): శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని, మందసలోని వాసుదేవుని సన్నిధిలో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. రాజ్యలక్ష్మీదేవికి క్షీరాభిషేకం గావించారు. అనంతరం ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ సందర్భంగా మహిళలు, భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. వాసుదేవపెరుమాళుని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శ్రీసుదర్శన చక్రత్తాళ్వార్ తిరునక్షత్రం సందర్భంగా శనివారం ఆలయంలో భగవానునికి అభిషేకం, ప్రత్యేక అర్చనలు జరుగుతాయని ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు తెలిపారు. భక్తులు స్వామిని దర్శించుకోవాలని సూచించారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఘనంగా మహేష్ జన్మదిన వేడుకలు



ఇచ్ఛాపురం, ఆగస్టు 9(వార్త): ప్రిన్స్ మహేష్‌బాబు జన్మదినం సందర్భంగా ఇచ్ఛాపురం ఎంబీ అఫీషియల్ సభ్యులు సింహాద్రి చింతామణి ఆచారి ఆధ్వర్యంలో వితరణ జరిపారు. శుక్రవారం అనాథలకు ఆహార పొట్లాలు, వాటర్ బాటిల్స్ అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్స్ రమేష్, ప్రిన్స్ మణి, ప్రిన్స్ సాయి, ప్రిన్స్ జగన్ పండిత్, ప్రిన్స్ రవి, ప్రిన్సెస్ హనీ పాప తదితరులు పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న పోస్టర్ ప్రజెంటేషన్

నరసన్నపేట, ఆగస్టు 9 (వార్త): మాదక ద్రవ్యాల వినియోగంపై యువత అవగాహన పెంచుకోవాలని, వాటి నియంత్రణకు చర్యలు చేపట్టాలని నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శాంతి హేమ్ అన్నారు. శుక్రవారం స్థానిక కళాశాలలో విద్యార్థులతో పోస్టర్ ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో విద్యార్థులు వివిధ ప్రజెంటేషన్ పోస్టర్లను ప్రదర్శించారు. వీటిలో అత్యుత్తమమైనవి ఎంపిక చేసి బహుమతులు అందజేస్తామన్నారు.

## తాగునీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేపట్టాలి



నరసన్నపేట, ఆగస్టు 9 (వార్త): గ్రామాల్లో శుద్ధిచేసిన తాగునీరు అందించే బాధ్యత స్థానిక ప్రజా ప్రతినిధులదేనని గ్రామీణాభివృద్ధి శాఖ మాస్టర్ ట్రైనీ ముకుందరావు సూచించారు. శుక్రవారం నరసన్నపేట ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచ్‌ల రెండో రోజు శిక్షణలో ఆయన పాల్గొన్నారు. క్లోరినేషన్ చేపట్టడం ద్వారా డయేరియా, విష జ్వరాలు వ్యాప్తి చెందవని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు సుజాత పలు సూచనలు చేశారు.

## లయన్స్ క్లబ్ అధ్యక్షునికి సన్మానం



బూర్జ, ఆగస్టు 9 (వార్త): లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన డాక్టర్ బొడ్డేపల్లి సురేష్‌ను శుక్రవారం కళింగ నాయకులు సన్మానించారు. కళింగ సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర శాఖ గౌరవ అధ్యక్షుడు బడుమూరు శ్రీరామమూర్తి మాట్లాడుతూ సురేష్ సేవాతత్పరుడని, అందుకే ఈ గౌరవం దక్కిందని కొనియాడారు. శ్రీకాకుళంలోని ఆర్ట్స్ కాలేజ్ రోడ్డులోని సన్ రైజ్ ఆసుపత్రి ఆవరణలో ఈ ప్రత్యేక కార్యక్రమం జరిగింది. బూర్జ వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అధ్యక్ష పదవికి డాక్టర్ సురేష్ పూర్తి అర్హత కలిగిన వారన్నారు. సురేష్ సామాజిక అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా ఉంటారన్నారు. ఉత్తమ వైద్యునిగా పేరుగాంచిన సురేష్ ఎంపికపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. సామాజిక కార్యకర్త బి.వి.ఎస్.ఎన్.రాజు సురేష్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం భారంగా మారిన ఈ రోజుల్లో పేదలకు మెరుగైన వైద్యం చేరువ చేయాలని సూచించారు.

## వ్యర్థాల నిర్వహణపై అవగాహన

ఇచ్ఛాపురం, ఆగస్టు 9(వార్త): ఈదుపురం పంచాయతీలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కింద వ్యర్థాల నిర్వహణపై శుక్రవారం అవగాహన కల్పించారు. పొడి, తడి చెత్త వేరు చేయుట, వర్మీ కంపోస్ట్ తయారీ, మార్కెటింగ్, క్షేత్రస్థాయి పరిశీలన వంటి అంశాలను క్లాప్ మిత్రలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్తు ప్రసాద్, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానంద రెడ్డి, సెక్రటరీలు శ్రీనివాస్ రెడ్డి, విజయలక్ష్మి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పట్టు తప్పితే..అంతే..!



(ఆమదాలవలస)

ప్రమాదకరంగా బస్సుకు వేలాడుతూ విద్యార్థులు ప్రయాణిస్తున్న దృశ్యం ఆమదాలవలస పట్టణంలోనిది. ఈ బస్సు శుక్రవారం ఆమదాలవలస నుంచి హిర మండలం వైపు వెళ్తోంది. పలు విద్యాలయాలన్నీ సాయంత్రం ఒకేసారి విడిచి పెట్టడంతో పాటు అదే సమయంలో అరకొరగా మాత్రమే బస్సుల సౌకర్యం ఉంది. దీంతో ఆయా విద్యాలయాలకు చెందిన విద్యార్థులు ప్రతి రోజూ ఇలా వేలాడుతూ ప్రమాదకర ప్రయాణం సాగిస్తున్నారు. ఇప్పటికే అనేక మార్లు బస్సు నుంచి జారి పడి విద్యార్థులకు గాయాలైనప్పటికీ అధికారులు స్పందించలేదని, వారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యాలయాలు తెరిచే సమయంలో, తిరిగి విడిచి పెట్టే సమయంలో బస్సుల సంఖ్య పెంచాలని కోరుతున్నారు.

# పొలంబడితో నాణ్యమైన ఆహార ఉత్పత్తులు



మందస, ఆగస్టు 9 (వార్త): రైతులు పొలంబడి తప్పక పాటించాలని, దీంతో నాణ్యమైన ఆహార ఉత్పత్తులు సాధించవచ్చని వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరక్టర్ లింగాల వెంకట మధు అన్నారు. మందస మండలంలోని జిల్లుండలో శుక్రవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. రైతులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రైతులు మేలైన పద్ధతులను ఆచరించాలన్నారు. రసాయన అవశేషాల్లేని ఆహారం పండించడమే పొలంబడి ముఖ్య ఉద్దేశ్యమన్నారు. వరిపంటలో వివిధ మేలైన పద్ధతులను వివరించారు. పొలంబడితో సాగు ఖర్చులను కూడా తగ్గించవచ్చని, అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. 14 వారాల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ప్రతీ వారం క్షేత్రస్థాయిలో రైతులతో పాటు వ్యవసాయ సిబ్బంది పాల్గొని, పరిశీలించి.. సూచనలు, సలహాలివ్వాలన్నారు. పంటకోత దశలో పొలంబడి క్షేత్రం నుంచి వ్యవసాయ ఉత్పత్తుల నమూనాలను సేకరించి, రసాయన అవశేషాలకు పరిమితికి లోబడి ఉన్నట్టయితే ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ ద్వారా రైతులకు సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందన్నారు. ఆన్‌లైన్‌లో దేశీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో అధిక ధరలకు అమ్ముకునే వెసులుబాటు కలుగుతుందన్నారు. వ్యవసాయశాఖతో పాటు ఉద్యావన ఎఫ్ఓ, ఏడీ సీఎన్ఎఫ్ సిబ్బంది కూడా భాగస్వాములవుతారన్నారు.

కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సీర ప్రసాద్, మహేంద్ర రైతు సంఘం అధ్యక్షుడు బెస్త కామేశ్వరరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతాడ బాపూజీ, రైతులు పీరుకట్ల దేవేంద్ర, పల్లి చంద్రశేఖర్, పల్లి మోహనరావు, వ్యవసాయ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది పాల్గొన్నారు.

# 'నిబంధనలు పాటించండి..విక్రయాలు జరపండి'



గార, ఆగస్టు 9 (వార్త): ఫైర్ వర్క్స్, క్రాకర్స్, దీపావళి మందుగుండు విక్రయదారులు నిబంధనలు పాటించాలని ఎమ్మెల్యే గొండు శంకర్ సూచించారు. గార మండలంలోని సతివాడ వద్ద ఎస్‌పీ ఫైర్‌వర్క్స్, క్రాకర్స్, దీపావళి మందుగుండు సామాన్లు విక్రయించే షాపును శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ పోలీసు, అగ్నిమాపక, రెవెన్యూ తదితర శాఖల నుంచి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. పాడైన, నిల్వ సామాన్లను విక్రయించవద్దని సూచించారు. ఈ దుకాణంలో చిన్నారులను, వృద్ధులను పనిలో పెట్టుకోవద్దన్నారు. నిర్దేశించిన మేరకు విక్రయాలు జరపాలన్నారు. ఎటువంటి ప్రమాదాలకు తావులేకుండా జాగ్రత్తలు పాటిస్తూ విక్రయాలు చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చూడాలని కోరారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి సామగ్రిని కొనుగోలు చేయకుండా, మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నిర్వాహకులు పవన్‌కుమార్, సంతోష్, గార మండల టీడీపీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులకు పౌష్టికాహారమందించాలి



సంతబొమ్మాళి, ఆగస్టు 9(వార్త): నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం గర్భిణులకు వైద్యాధికారిణులు డాక్టర్ పరిమళ, నందిని వైద్య పరీక్షలు నిర్వహించారు. హిమోగ్లోబిన్ శాతం, న్యూట్రీషియన్ ఆహారం, పౌష్టికాహారం పలు విషయాలపై డాక్టర్లు పలు సూచనలు చేశారు. గర్భిణులకు పౌష్టికాహారం తప్పకుండా అందించాలని తెలిపారు. అనంతరం పీహెచ్‌సీలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆరోగ్య సిబ్బంది పోషకాహారం ప్రాముఖ్యత, రక్తహీనత నివారణ గురించి వివరించారు. గర్భిణులకు నౌపడ భగవాన్ శ్రీసత్యసాయి సేవా సమితి వారు అల్పాహారం అందించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో ఎం.గోవిందరావు, పీహెచ్ ఎన్ రాజేశ్వరి, హెచ్‌వీ సూర్యకళ, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆశ్రమ విద్యార్థులకు కంటి పరీక్షలు

**మందస, ఆగస్టు 9 (వార్త):** మందస పట్టణంలోని జీటీడబ్ల్యూఏహెచ్ స్కూల్ విద్యార్థులకు నేత్ర పరీక్షలను జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. 125 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, వీరిలో ముగ్గురికి దృష్టిలోపం ఉన్నట్టు గుర్తించారు. వీరికి కంటి అద్దాలకు సిఫార్సు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సవర రామారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నేత్ర వైద్యాధికారి రోణంకి వెంకటరమణ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, కంటి సంరక్షణ పై విద్యార్థులు కు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం పుష్పలత, ఎం.ఎల్.హెచ్.పీ. విజయశ్రీ, ఆశా కుమారిదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# 100 ఫోన్లు అందజేత



### బాధితులకు ఫోన్లు అందజేసిన ఎస్పీ

**శ్రీకాకుళం క్రైం, ఆగస్టు 9 (వార్త):** సెల్‌ఫోన్లను పోగొట్టుకున్న వారు తక్షణమే సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వెంటనే తాము విచారణ చేపట్టి తగు చర్యలు చేపట్టి రికవరీ చేస్తామని ఎస్పీ కేవీ మహేశ్వర్‌రెడ్డి అన్నారు. జూన్ 21 నుంచి ఇప్పటి వరకూ ఫోన్లు పోగొట్టుకున్న 100 మందికి రికవరీ చేసి అందించామని తెలిపారు. వీటి విలువ సుమారు 15లక్షల వరకూ ఉంటుందని చెప్పారు. జిల్లా పోలీసు కార్యాలయంలో రికవరీ చేసిన ఫోన్లను బాధితులకు శుక్రవారం ఎస్పీ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకూ 618 ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశామన్నారు. ఫోన్లు పోగొట్టుకున్న వారు https://www.ceir.gov.inలో తక్షణమే ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ డా.జి ప్రేమ్ కాజల్, సైబర్ సెల్ సిఐ టి.శ్రీను, సైబర్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.





### ఎస్పీని కలిసిన సీఐలు

సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లాలో శ్రీకాకుళం రూరల్, నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్లుగా బాధ్యతలు చేపట్టిన కె.పైడిపు నాయుడు, జె.శ్రీనివాసరావు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కేవీ మహేశ్వర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి, ప్రజా సమస్యల పరిష్కరించేందుకు ముందుండాలన్నారు.

### పీఎస్‌ల తనిఖీ



జి.సిగడాం, పొందూరు పోలీస్‌స్టేషన్లను ఎస్పీ కేవీ మహేశ్వర్‌రెడ్డి శుక్రవారం సందర్శించారు. రిసెప్షన్ కేంద్రం,రి కార్డుల నిర్వహణ, ప్రాపర్టీ భద్ర పరిచే గదులు, పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పెండింగ్ కేసులపై నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి అక్రమ రవాణాను అరికట్టాలని, అసాంఘిక కార్యకలాపాలు నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.



## ఆర్టీసీ బస్సు కింద పడి వ్యక్తి మృతి

**పలాస, ఆగస్టు9 (వార్త):** కాశీబుగ్గ పాత జాతీయ రహదారి రైల్వే గేటు వద్ద శుక్రవారం ఉదయం ఆర్టీస బస్సు కింద పడి కాశీబుగ్గ బ్రాహ్మణవీధికి చెందిన మురళీపాత్రో (62) వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శ్రీకాకుళం డిపోకు చెందిన ఈ బస్సు పలాస ఆర్టీసీ కాంప్లెక్స్‌కు వస్తున్న క్రమంలో గేటు వేయడంతో డ్రైవర్ గోపి బస్సును నిలపుదల చేశాడు. అనంతరం గేటు ఎత్తిన తరువాత బస్సు కదిలే సమయంలో మురళీపాత్రో వెనుక చక్రాల కిందపడి ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. ఈయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కొన్నాళ్లపాటు బస్టాండు ఆవ రణలో స్వీట్ షాపు నిర్వహిస్తు కుటుంబాన్ని పోషించుకున్నారు. అనంతరం వ్యాపా రం కలసి రాక పోవడంతో స్వీట్లు తయారు చేస్తు షాపులకు విక్రయించే వ్యాపారం ప్రారంభించారు. ఆయన ఆత్మహత్యకు పాల్పడడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. విషయం తెలుసుకున్న కాశీబుగ్గ ఎస్సై పారి నాయుడు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదాన్ని పరిశీలించారు. ప్రమాదం జరి గిన తీరును ఆర్టీసీ డ్రైవర్ ను అడిగి తెలుసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాశీబుగ్గ ఎస్సై పారి నాయుడు తెలిపారు.

## బైక్‌ను ఢీకొన్న కారు

*** నవతల వద్ద ఘటన * భర్త మృతి.. భార్యకు తీవ్రగాయాలు * ఆందోళనకు దిగిన కుటుంబీకులు**

**సారవకోట, ఆగస్టు 9 (వార్త):** నవతల గ్రామం వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నరసన్నపేట మండలం పొన్నానపేటకు చెందిన పొన్నాన బుచ్చిబాబు (35) అక్కడికక్కడే మృతిచెందగా.. భార్య మీనమ్మ తీవ్రంగా గాయపడింది. వివరాలిలా ఉన్నాయి. పొన్నానపేట నుంచి ఓ కార్యక్రమానికి రుగడ కొమనాపల్లి బైక్‌పై భార్య మీనమ్మతో బుచ్చిబాబు వెళ్లారు. తిరిగి వస్తుండగా నవతల గ్రామ సమీపానికి వచ్చే సరికి ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో బుచ్చిబాబు అక్కడికక్కడే మృతిచెందగా భార్య మీనమ్మకు ఎడమ కాలు విరగడంతో పాటు నడుమునకు బలమైన గాయాలయ్యాయి. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ జి.అప్పారావు తెలిపారు. ఈ ప్రమాద సమయంలో జెమ్స్‌లో పనిచేస్తున్న ఓ మహిళా డాక్టర్ కారు నడుపుతున్నారని, అయితే పోలీసులు మాత్రం వేరొక వ్యక్తి నడిపినట్టు కేసు నమోదు చేయడంతో మృతుడి బంధువులు ఘటన ప్రాంతం వద్ద ధర్నా చేశారు. దీంతో రెండు వైపులా వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న సారవకోట పోలీసులు అక్కడికి చేరుకుని వారికి నచ్చజెప్పి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామన్నారు. టోల్‌ప్లాజ్ వద్ద కారు నడిపే సమయంలో డ్రైవర్ సీటులో ఉన్న వ్యక్తి సీసీ పుటేజీలను పరిశీలించామని, అందుకే న్యాయం చేయాలని కోరుతున్నామని పొన్నానపేట గ్రామస్థులు డిమాండ్ చేశారు. కేసును తారుమారు చేయవద్దని వారు కోరారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాతపట్నం సామాజిక ఆసుపత్రికి తరలించారు. సీసీ పుటేజీలను పరిశీలించి న్యాయం చేస్తామని ఎస్ఐ అప్పారావు తెలిపారని మృతుడి బంధువులు పేర్కొన్నారు.



## ఆదివాసీల మనుగడకు..
# పోరాటమే సరైన మార్గం

**పలాస, ఆగస్టు 9(వార్త):** ఆదివాసీల మనుగడ కోసం పోరాటమే సరైన మార్గమని, ఆదివాసీల హక్కుల కోసం సంఘటితంగా పోరాడవలసిన అవస రం ఉందని, ఆదివాసి ప్రజలంతా ఏకమై ఉద్యమించి కార్పొరేట్ దోపిడి శక్తులను నిలవరించాలని శ్రీకాకుళం జిల్లా ఆదివాసీ వేదిక నాయకులు పిలుపునిచ్చారు. అటవీ సంపదనూ కార్పొరేట్ వర్గాలకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసు కొచ్చిన ఆదివాసీ వ్యతిరేక నూతన అటవీ సంరక్షణ సవరణ చట్టం 2023ను రద్దు చేయాలని ఉద్యమించాలన్నారు. పలాస మండలం గట్టూరు ఆదివాసీ గ్రామంలో నిర్వహించిన సభలో పలువురు మాట్లాడారు. అమరులు సాధించిన ఆదివాసీ హక్కు లు, చట్టాలను కాపాడుకోవాలన్నారు. కుమారన్న, జయక్క స్మారక కమిటీ అధ్య క్షుడు గొరకల బాలకృష్ణ, ప్రగతిశీల యూత్ లీగ్ జిల్లా కన్వీనర్ సార జగన్, అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు రాపాక మాధవరావు, జడే అప్పయ్య తదితర ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆదివాసీల కోసం ప్రాణాలను అర్పించిన ఆదివాసీ వీరులు కొమరం భీమ్, రాంజీగోండ్, బిర్సాముండా, సోయం గంగులు, కొర్రా మల్లయ్య, కుంజా ముత్యాలు, అల్లూరి, కోరన్నా మంగన్నపే ఆదర్శంగా తీసుకోవాల న్నారు. శ్రీకాకుళం జిల్లా పోరాట యోధులు కుమారన్న, జయక్క, సీతారాముల ఆదివాసీల కోసం పోరాటం చేసి ప్రాణాలర్పించారని తెలిపారు. కార్యక్రమంలో సవర నారాయణరావు, సవర సుంకయ్య, సవర ధన్యాలు, సవర మహేష్, సవర రమేష్, సవర సోమేశ్, సవర లచ్చయ్య, సవర వినయ్, సవర నందేసు, సవర లక్షి, రూప, జయలక్ష్మి, చామంతి సాయమ్మ, ద్రౌపతి, భారతి, రమణమ్మ, సృజన, జ్యోతి పాల్గొన్నారు.

**దేశంలో కార్పొరేట్ పాలన**

దేశంలో కార్పొరేట్ పాలన సాగుతుందని ప్రజా సంఘ నాయకులు అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో క్విట్ కార్పొరేట్ పోరాటం సాగించాలని పిలుపు




నిచ్చారు. సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో దేశ వ్యాప్త నిరసనలకు పిలుపు నిచ్చిన నేపథ్యంలో కాశీబుగ్గ పాత బస్టాండ్ వద్ద గల గాంధీ విగ్రహం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు ఎన్ గణపతి, వంకల మాధవరావు, తామాడ సన్యాసిరావు, మద్దిలి రామారావు, టి అజయ్ కుమార్ లు మాట్లాడుతూ వ్యవసాయంలో, పారిశ్రామిక రంగంలో, ప్రభుత్వ భూముల్లో, కార్పొరేట్ల గుత్తాధిపత్యం సాగిస్తూ ఈ దేశంలో వనరులను కార్పొరేట్ సంస్థలు కొల్లగొడుతున్నాయన్నారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు ఎన్ ఢిల్లేశ్వరి, దున్న శ్రీనివాస్, పి కామేశ్వరరావు, యం వినోద్ కుమార్, యం భీమారావు, కె లోకనాదం, జె భాగ్యలక్ష్మి,కె మహాలక్ష్మి,పి నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇది రాజ్యాంగంపై దాడి

***మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు**

**పలాస, ఆగస్టు9 (వార్త):** వైసీపీ ప్రభుత్వం అధి కారంలో ఉండగా సామాజిక న్యాయా నికి చిహ్నంగా విజయవాడలో ప్రతిష్టాత్మ కంగా నిర్మాణం చేసిన అంబేద్కర్ విగ్రహం నామ ఫలకాలను పచ్చ మూకలు ధ్వంసం చేయడంపై మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అభ్యంతరం వ్యక్తం చేశారు, జరిగిన ఘటనను నిరసనగా శుక్రవారం కాశీ బుగ్గలోని అంబేద్కర్ విగ్రహానికి క్షీరాబి షేకం చేసి నిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత అని సమసమాజ స్థాపన కోసం ఎంతో కృషి చేశారని, ఆయన ఒక జాతి నాయకుడో, ఒక ప్రాంత నాయకుడో కాదన్నారు. అంబే ద్కర్ అందరివాడని సామాజిక న్యాయానికి చిహ్నంగా ఏర్పాటు చేసిన అలాంటి వ్యక్తి విగ్రహం వద్ద ధ్వంసా నికి పాల్పడడం నాటి ముఖ్యమంత్రి వై. యస్.జగన్మోహన్ రెడ్డి పేరును తొల గించడం అత్యంత బాధాకర విషయ మని దీనికి తాము తీవ్రంగా వ్యతిరేకి స్తున్నామని అన్నారు. ఇలాం టి హేయ మైన చర్యలు మంచివి కావని, ఇవి పార్టీలను లేదా వ్యక్తులను అవమాన పరచడమేనన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోర కృష్ణా రావు, పలాస ఎంపీపీ ప్రతినిధి ఉంగ సాయి కృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్ బాబు, మట్ట శ్రీను, బీ.యస్ శ్రీను, కౌన్సిలర్ గుజ్జు జోగా రావు, శంకర్ పండ, శిష్టు గోపి, అజయ్, కుమార్, కోటి పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ అధ్యక్షునికి సన్మానం

**బూర్జ, ఆగస్టు9(వార్త):** లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ బొడ్డేపల్లి సురేష్ కు కళింగ నాయకులు శుక్రవారం సన్మానించారు. కళింగ సంక్షేమ సేవాసంఘం రాష్ట్ర శాఖ గౌరవ అధ్యక్షుడు బడుమూరు శ్రీరామమూర్తి మాట్లాడుతూ సురేష్ సేవాతత్పరుడని, అందుకే ఈగౌరవం దక్కిందన్నారు. శ్రీకాకుళంలోని ఆర్ట్స్ కాలేజ్ రోడ్డులో వున్న సన్ రైజ్ ఆసుపత్రి ఆవరణలో ఈ ప్రత్యేక కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా బూర్జ వైస్.ఎంపీపీ బుడుమూరు సూర్యారావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అధ్యక్ష పదవికి డాక్టర్ సురేష్ పూర్తి అర్హత కలిగిన వారన్నారు. సురేష్ సామాజిక అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా ఉంటారన్నారు. ఉత్తమ వైద్యునిగా పేరుగాంచిన సురేష్ ఎంపికపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. సామాజిక కార్యకర్త బి.వి.ఎస్.ఎన్.రాజు ముందుగా డాక్టర్ సురేష్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం భారంగా మారిన ఈరోజుల్లో పేదలకు మెరుగైన వైద్యం చేరువ చేయాలని ఆయన సూచించారు. తద్వారా మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు.

# ఉద్యాన పంటలకు ప్రోత్సాహం

*** బకాయిలు చెల్లించిన ప్రభుత్వం * రాష్ట్రీయ కృషి వికాస్ యోజనలో జిల్లాకు రూ.14.32 కోట్లు మంజూరు * సమీకృత ఉద్యాన అభివృద్ధి పథకం కింద మరో రూ.86.87 లక్షలు విడుదల * కొత్తగా 515 హెక్టార్లలో ఆయిల్ ఫామ్ రైతులకు రూ.28.38 లక్షలు విడుదల * కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం, ఆగస్టు9 (వార్త):** ఉద్యాన పంటలకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందించే దిశగా అధిక మొత్తంలో నిధుల విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. శుక్రవారం ఆయన జిల్లా ఉద్యానవన శాఖాధికారి ఆర్‌వీవీ ప్రసాద్‌తో కలిసి మాట్లాడారు. గడిచిన 2021 - 2023 సంవత్సరాల మధ్య శ్రీకాకుళం జిల్లాలో ఉద్యానవన శాఖకు నిర్దేశించిన భౌతిక లక్ష్యాలకు అనుగుణంగా రైతులకు చెల్లించాల్సిన ఆర్థిక సహాయాన్ని వారి బ్యాంకు ఖాతాలకి జమ చేస్తున్నట్లు తెలిపారు. నేషనల్ మిషన్ ఫర్ ఆయిల్ ఫామ్ పథకంలో జిల్లాలో కొత్తగా ఆయిల్ ఫామ్ నాటిన రైతులకు సబ్సిడీతో కూడి ఆయిల్ ఫామ్ మొక్కలు పూర్తి రాయితీతో 1430 హెక్టార్లలో అందించామన్నారు. అలాగే 814 హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు ఎరువు నిమిత్తం వారి బ్యాంకు అకౌంట్లకు పిఎఫ్ఎంఎస్ ద్వారా జమ చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు రూ.28.33 లక్షలు జమ అయిందని, అలాగే సమీకృత ఉద్యాన అభివృద్ధి పథకం క్రింద మామిడి, జీడిమామిడి, జామ, డ్రాగన్ ఫ్రూట్, ప్లాస్టిక్ మల్చింగ్, కోకో, సంకరజాతి కూరగాయల పెంపకం సాగు చేసే రైతులకు రూ.86.87 లక్షలు సబ్సిడీ మొత్తం అందచేయుటకు నిధులు విడుదల చేశామని కలెక్టర్ తెలిపారు. ఇందులో ఇప్పటి వరకు రూ.73.03 లక్షలు రైతుల ఖాతాలకు పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్ మెంట్ సిస్టమ్ ద్వారా జమ చేసినట్లు చెప్పారు. అలాగే రాష్ట్రీయ కృషి వికాస్ యోజన ద్వారా జిల్లాలో నెలకొల్పిన వివిధ ఉద్యాన పంటల సేకరణ కేంద్రం నిర్మాణానికి ఒక్కో సెంటరుకు రూ.11.25 లక్షల చొప్పున జిల్లా వ్యాప్తంగా 29 కలెక్షన్ సెంటర్లకు రూ.200.25 లక్షలు ఇదే వరకే రైతు సంఘాలకు ఖాతాలలో జమ చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పుడు మరో విడతలో రైతు సంఘాలకు రూ.95 లక్షలు ఇచ్చామని, అలాగే శీతల గదుల నిర్మాణాల కోసం ఒక్కో నిర్మాణానికి రూ.9.37 లక్షల చొప్పున 9 నిర్మాణాలకు ఇది వరకే రూ.59.37 లక్షలు సంఘాలకు ఇచ్చి, తాజాగా మరో విడతలో రూ.25 లక్షలు విడుదల చేశామన్నారు. ఇంకా మిలిగిన రైతులకు మరొక విడతలో రాయితీ సొమ్ము అందిస్తామని కలెక్టర్ తెలిపారు. మొత్తంగా శ్రీకాకుళం జిల్లాకు ఉద్యానవన శాఖ ద్వారా ఇప్పటి వరకు రైతు సంఘాలకు, రైతులకు కలిపి అన్ని పథకాలకు రూ.5.18 కోట్ల నిధులు విడుదల చేసి రైతులకు అతి పెద్ద ప్రోత్సాహకాలు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.




## 108 వాహనం పరిశీలన

**పలాస, ఆగస్టు9 (వార్త):** పలాస మండల కేంద్రంలో 108 సేవలను పలాస డివిజన్ ఆపరేషన్ అధికారి గండే పల్లి జగన్నాథరావు, జిల్లా ప్లేట్ మేనేజర్ రామకృష్ణ శుక్రవారం పరిశీలించారు. వాహన నిర్వహణ తీరు పరికరాల పని తీరుతో పాటు అత్యవసర మందుల నిర్వహణ రికార్డు డ్యూటీ చార్ట్స్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో 108 సిబ్బంది బి.తార కేశ్వరరావు, ఎ.మోహన్‌రావు, ఎన్.వెంకట్రావు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలపై తక్షణమే స్పందిస్తా



**పలాస, ఆగస్టు9 (వార్త):** విద్యుత్ సమస్యలపై తనకు వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పం దిస్తానని విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యోగేశ్వర రావు అన్నారు. పలాస ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్‌లో పదోన్నతిపై ఏపీ ఈ పి డి సి ఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పైడి యోగేశ్వరరావు శుక్రవారం పలాసలో డివిజన్‌లో విధులలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోన్నతి సందర్భంగా ఇక్కడకు రావడం జరిగిందన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చినా నేరుగా నా వద్దకు రావచ్చన్నారు.

## జాతీయ క్యాష్యూ అసోసియేషన్‌లో మల్లాకు చోటు



**పలాస, ఆగస్టు 9 (వార్త):** జాతీయ క్యాష్యూ అసోసియేషన్లో పలాస కు చెందిన ప్రముఖ జీడి వ్యాపారి మల్లా కాంతారావుకు అరుదైన గుర్తింపు లభించింది. బెంగుళూరు పట్ట ణంలో మూడు రోజుల పాటు నిర్వ హిస్తున్న క్యాష్యూ అసో సియేషన్ సమావేశంలో కాంతారావు వ్యాపారవృద్ధిని గుర్తిస్తు జాతీయ డెలిగేట్‌గా ఎంపిక చేశారు. ఇప్పటికే ఈయన అంత ర్జాతీయ క్యాజూ వ్యాపారస్తులతో సత్సంబంధాలు ఉండడంతో పాటు అందులో సభ్యులుగా కూడా వ్యవహరిస్తున్నారు. పలాస పారిశ్రామికవాడలో ఆయన జీడి పరిశ్రమ నెలకొల్పి అనేక మందికి జీవనభృతి అందిస్తున్నారు. కాంతారావుకు జాతీయ స్థాయి డెలిగేట్గా ఎంపిక చేయడం పట్ల పారిశ్రామికవాడ జీడి పరిశ్రమల సంఘం అధ్యక్షుడు మల్లా రామేశ్వరరావు, కార్యదర్శి తూముల శ్రీనివాసరావు, కోశాధికారి శాసనపురి శ్రీనివాసరావు, వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు.

## చట్టాలపై అవగాహన అవసరం



**శ్రీకాకుళం లీగల్, ఆగస్టు9 (వార్త):** సింగుపురం కేజీబీవీని న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఆర్.సన్యాసి నాయుడు శుక్రవారం సందర్శించారు. కేజీబీవీ పరిసరాలను పరిశీలించారు. అనం తరం పిల్లలతో మాట్లాడుతూ చట్టాలపై అవగాహన కలిగివుండాలన్నారు. సమా జంలో నడవడిక కొనసాగించాలంటే చట్టాలు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన అవ సరం ఎంతైనా ఉందని తెలిపారు.

## ఓని గెడ్డ నీరు విడుదల



**బూర్జ ఆగస్టు9(వార్త):** మండలంలోని ఓనిగడ్డ కాలువ నీటిని తెలుగుదేశం పార్టీ నాయకులు పీరుకట్ల విశ్వప్రభాకర్ రావు, కడగల కృష్ణ నీటిపారుదల శాఖ జెఈ శంకర్ రావు శుక్రవారం నీరు విడుదల చేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు వారాడ రాంబాబు, జడ్డు కృష్ణ, మౌలి ఆదినారాయణ, దుర్గారావు, దాసిరెడ్డి వెంకు నాయుడు, గోవిందరావు, నీటిపారుదల శాఖ ఐజి కుమార్, రైతులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై అవగాహన ఉండాలి



**మెళియాపుట్టి, ఆగస్టు 9 (వార్త):** విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ రాజ్యాంగం గురించి తెలుసుకొని, దేశభక్తిని కలిగిఉండాలని టెక్కలి ఇన్చార్జ్ సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జె.శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మెళియాపుట్టి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ విద్యాలయం, మదనాపురం గ్రామంలో గల కస్తూరిబా గాంధీ విద్యాలయాలను సందర్శించారు. పాఠశాలలలోని తరగతి గదులను, విద్యార్థుల జీవన పరిస్థితులను, భవనాలను, గ్రంథాలయాలను, పరిసరాల స్థితిగతులను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు తదితర వాటిపై ఆరా తీశారు. విద్యార్థినులు మంచి ఏదో, చెడు ఏదో, అలాగే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తెలుసుకోవాలని తెలియజేశారు. ఆయన వెంట మెళియాపుట్టి, నందిగాం సబ్ ఇన్స్పెక్టరులు టి.రాజేష్, మహమ్మద్ అమీర్ అలీ, నందిగాం, మెళియాపుట్టి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమ్య, స్వాతి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఐక్య పోరాటానికి సిద్ధంకండి



**కొత్తూరు, ఆగస్టు09 (వార్త):** ఆదివాసీ ప్రాంతాల సమగ్రాభివృద్ధి కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మక అప్పన్న అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా కొత్తూరు మండలం గొట్టిపల్లి పంచాయతీలో శుక్రవారం సదస్సు నిర్వహించారు. అప్పన్న మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్ళవుతున్న నేటికి ఆదివాసీ ప్రాంతాలు అభివృద్ధి చెందడం లేదన్నారు. జిల్లా విభజన జరిగిన ఏళ్లు గడుస్తున్నా జిల్లాలో ఐటీడీఏ ఇంకా ఏర్పాటు కాలేదన్నారు. కార్యక్రమంలో గేదెల గంగమ్మ, ఆరిక శివ, పాలక శివ, గేదెల పురుషోత్తం, నిమ్మక సంతోష్ కుమార్, గేదెల తులసమ్మ, నిమ్మక రత్నాలమ్మ తదితర గిరిజనులు పాల్గొన్నారు.

### మాతృశిశు మరణాల నియంత్రణే లక్ష్యంగా

## కిల్కారి సేవలు

*** జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి మీనాక్షి**

**శ్రీకాకుళం, ఆగస్టు 9 (వార్త):** మాతృ శిశు మరణాల నియంత్రణే లక్ష్యంగా కిల్కారి సేవలు అని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా బి మీనాక్షి అన్నారు. కిల్కారి సేవలు వాయిస్ కాల్స్ సేవలతో మాతా శిశు ఆరోగ్యానికి భద్రత, గర్భిణీలు, బాలింతలు శిశువుల ఆరోగ్యంపై భారత ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి సారించిందన్నారు. మాతా శిశు మరణాల నివారణే లక్ష్యంగా ఆరోగ్యం కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని చెప్పారు. గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన ఆహార నియమాలు, వైద్య పరీక్షలు తదితర అంశాలపై అప్రమత్తం చేసేందుకు కిల్కారి పేరిట వాయిస్ కాల్స్ అందించేందుకు ప్రభుత్వం రూపకల్పన చేసిందన్నారు. గర్భం దాల్చిన నాటి నుండి స్థానిక ఎఎన్ఎం వద్ద గర్భస్థ వివరాలను నమోదు చేయించుకొనేటప్పుడు ఇచ్చిన మొబైల్ నెంబర్‌కు ఈ కిల్కారి వాయిస్ కాల్స్ వస్తాయి. గర్భవతులలో తలెత్తే ఎన్నో సందేహాలను నివృత్తి చేసే విధంగా ఈ వాయిస్ కాల్ సందేశం ఉంటుందన్నారు. మహిళ గర్భం దాల్చిన నాలగవ నెల నుంచి పాలిచ్చే తల్లుల వరకు, బిడ్డకు ఏడాది వయస్సు వచ్చేవరకు 72 సార్లు వాయిస్ కాల్స్ సందేశాలు వచ్చేలా కిల్కారి కార్యక్రమాన్ని డిజైన్ చేసారన్నారు. గర్భిణీలు, పాలిచ్చే తల్లుల మొబైల్‌కు డా.అనిత పేరిట వాయిస్‌తో ఆరోగ్యపరమైన సూచనలు, తీసుకోవాల్సిన పోషకాహారం, చేయిన్చుకోవాల్సిన వైద్య పరీక్షలు వంటి అంశాలను వివరిస్తారన్నారు. ఈ కాల్ సమయం సుమారు 1 నిమిషం 30 సెకండ్లు ఉంటుందన్నారు. ఆర్సిహెచ్ పోర్టల్‌లో నమోదు కాబడిన ప్రతి గర్భవతికి 01244 451660 నెంబర్ నుంచి వాయిస్ కాల్ వస్తుందని తెలిపారు. ఒకవేళ ఫోన్ ఎత్తడం మిస్ అయితే, ఐవీఆర్ సిస్టమ్ ఆటోమేటిక్‌గా ఒకేరోజు 3 సార్లు ఫోన్ కాల్ వచ్చేలా చేస్తుందన్నారు. తిరిగి ఆ సందేశాలును వినాలనుకున్న వారు 14423 టోల్ ఫ్రీ నెంబర్‌కు డయల్ చేసి వినవచ్చన్నారు. ఆశాకార్యకర్తల విజ్ఞానాన్ని బలోపేతం చేయుట ద్వారా మెరుగైన మాతా శిశు ఆరోగ్య సంరక్షణ సేవలు అందించేందుకు గాను మొబైల్ అకాడమీ కోర్స్‌ని 11 మోడ్యూల్స్ ద్వారా అందించేందుకు రూపకల్పన చేశారన్నారు. 14424 టోల్ ఫ్రీకు డయల్ చేయుట ద్వారా ఈ కోర్స్‌లో జాయిన్ కావొచ్చన్నారు. తల్లి బిడ్డల ఆరోగ్యాన్ని సంరక్షించే ఈ బృహత్తర కార్యక్రమం గూర్చి ప్రతి గర్భవతికి అవగాహన కల్పించే దిశగా ఆశ కార్యకర్తలు కృషి చేయాలని డీఎంహెచ్‌వో సూచించారు.

## గర్భిణీలకు వైద్య పరీక్షలు

**సంతబొమ్మాళి, ఆగస్టు9 (వార్త):** మండలంలో నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం గర్భిణీలకు వైద్యాధికారిణులు డాక్టర్ పరిమళ, నందిని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రక్తంలో హిమో గ్లోబిన్ శాతం, న్యూట్రిషియన్ ఆహారం పౌష్టికాహారం పలు విషయాలపై డాక్టర్లు సూచించారు. గర్భిణీలకు పౌష్టికాహారం తప్పకుండా అందించాలని తెలిపారు. ఆరోగ్య సిబ్బంది పోషకాహారం ప్రాముఖ్యత, రక్తహీనత నివారణ గురించి వివరించారు. గర్భిణీలకు నౌపడ సత్య సాయి సేవా సమితి అల్పా హారం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ ఈఓ ఎం.గోవిందరావు, పీహెచ్ఎన్ రాజేశ్వరి, హెచ్‌వి సూర్యకళ, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## గర్భిణీలకు వైద్యపరీక్షలు

**హిరమండలం, ఆగస్టు 9 (వార్త):** గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యాధికారి యశ్వంత్ సూచించారు. శుక్రవారం చొర్లంగి పిహెచ్‌సీలో పిఎంఎస్ఎవైలో భాగంగా 45 మంది గర్భిణీలకు ఉచితంగా రక్తపరీక్షలు నిర్వహించారు. జెమ్స్ ఆసుపత్రికి చెందిన గైనకాలాజిస్ట్ భవ్య, రేడియాలేజిస్ట్ మనీషా గర్భిణీలకు వైద్యసేవలు అందించారు. ధనుపురం సర్పంచ్ దారపు ఢిల్లేశ్వరరావు గర్భిణులకు భోజనాన్ని అందజేసారు. కార్యక్రమంలో అదనపు వైద్యాధికారి సంతోష్‌కుమార్, వైద్య సిబ్బంది ఉన్నారు.

# చదువుతోనే ప్రగతి సాధ్యం

### * ఎమ్మెల్యే కూన రవికుమార్ * విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

**పొందూరు, ఆగస్టు 9(వార్త):** విద్యతోనే ప్రగతి సాధ్యమౌతుందని ప్రతి ఒక్కరూ ఉన్నతంగా చదువుకోవాలని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవి కుమార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యావంతులున్న ఇళ్లు, గ్రామం, జిల్లా, రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందు తాయని అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యా శాఖామంత్రి లోకేష్ విద్యకు తొలి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఇంటర్ విద్యార్థులకు పాఠ్య, నోట్‌పుస్తకాలు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా అధ్యాపకులు కృషిచేయాలన్నారు. ఇక్కడి ప్రభుత్వ కళాశాలలో చదువుకున్నవారు ఎందరో ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. ఇక్కడ కళాశాలకు మంచి పేరుందని దానిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో స్కిల్ డవలప్‌మెంట్‌ను నిర్వీర్యం చేసిందని ఆయన విమర్శించారు. ఉన్నత ఉద్యోగాలు సంపాదించాలంటే నైపుణ్యాలు పెంపిందిచుకోవాలని ఆయన



సూచించారు. డిగ్రీ కళాశాల భవన నిర్మాణాలకు ఐదు ఎకరాల స్థలం సేకరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇజ్జాడ మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహనరావు, టీడీపీ నేతలు బలగ శంకర్ భాస్కం రావు, బాడాన శేషగిరిబాబునాయుడు, పూండ్రు లక్ష్మి, అనకాపల్లి విజయ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ఓబీసి జాబితాలో
## చేర్పించే బాధ్యత నాది

### *కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**టెక్కలి, ఆగస్టు 9 (వార్త):** సొండి, శిష్టకరణం, కళింగ కోమట్లను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చే బాధ్యత నాదని పౌర విమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు శుక్రవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలసిన సొండి, శిష్టకరణ, కళింగ కోమటి సంఘ నాయకులకు హామీనిచ్చారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులతో మాట్లాడుతూ ఇప్పటికే పలు దఫాలుగా కేంద్ర ఛైర్పర్సన్ తో కలిసి మాట్లాడడం జరిగిందని, అవసరమనుకుంటే మరోసారి ఛైర్ పర్సన్ తో అన్ని కుల సంఘ నాయకులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర మంత్రిని సొండి కుల రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శి రత్నాల కాశీ విశ్వనాథ చౌదరి, సాహుకారి నాగేశ్వరరావు, శిష్టకరణ సంఘ అధ్యక్షులు ఉమామహేశ్వరరావు,కళింగ కోమటి రాష్ట్ర అధ్యక్షులు బోయిన గోవిందరాజులు మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హామీ పట్ల సొండి, శిష్ట కరణ,కళింగ కోమటి సంఘ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉప్పలవీధిలో వైద్య శిబిరం

**ఇచ్ఛాపురం, ఆగస్టు 9(వార్త):** ఇటీవల విష జ్వరాలు ప్రబలడంతో మురికి వాడ లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. శుక్రవారం ఉప్పల వీధిలో ఏఎన్ఎం.దేవకి, ఆశా కార్యకర్త లక్ష్మి, శైలజ, అంగన్వాడీ కార్యకర్తలు బాలమని, గున్నమ్మ సత్యవతి సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు తెలుగుదేశం ఇంఛార్జి రంగాల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై ప్రచారం

**ఇచ్ఛాపురం, ఆగస్టు9 (వార్త):** పట్టణ పరిధిలో ట్రాఫిక్ కష్టాలు ఎక్కువ అవుతుండడంతో నిబంధనలు పాటించాలంటూ పోలీసులు మైక్ ప్రచారం నిర్వహించారు. టౌన్ ఎస్ఐ వెన్ను సత్యనారాయణ పర్యవేక్షణలో వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. స్కూల్ విద్యార్థులు వెళ్లే సమయంలో లోడింగ్ అన్ లోడింగ్ కార్యకలాపాలు చేపట్టరాదని హెచ్చరించారు. రద్దీ లేని సమయంలో లోడింగ్ అన్ లోడింగ్ చేసుకోవాలని ప్రజలకి ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. దుకాణాలు ముందు వాహనాలు నిలపరాదని, రోడ్డుపై అడ్డంగా పార్కింగ్ చేయరాదని చెప్పారు.

## ప్రకృతి వ్యవసాయంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**బూర్జ, ఆగస్టు 9(వార్త):** ప్రకృతి వ్యవసాయంతోనే మానవాళికి సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని నార్త్ కోస్టల్ రీజనల్ అధికారి హేమసుందర్ అన్నారు. ప్రకృతి వ్యవసాయ విభాగం బూర్జ యూనిట్ వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. అనంతరం పాలకొండలో ఏర్పాటుచేసిన శ్రీరామ సహజ సేంద్రియ ఉత్పత్తుల కేంద్రాన్ని పరిశీలించారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పనిచేస్తున్న బూర్జ యూనిట్ సిబ్బందిని అభినందించారు. ఆయన వెంట మార్కెటింగ్ ట్రైనీ చిన్నముడు , యూనిట్ ఇంచార్జ్ గురువు జగన్, ఐసీఆర్పీలు పాల్గొన్నారు

## ట్రాక్టర్ సీజ్

**కొత్తూరు,ఆగస్టు9 (వార్త) :** భామిని మండలం నుండి కొత్తూరు వైపుగా ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న ఘనసర గ్రామానికి చెందిన ఐ.రమేష్‌ను కర్లెమ్మ జంక్షన్ వద్ద కొత్తూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇసుక ట్రాక్టర్ ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఎండి అహమ్మద్ తెలిపారు.

## అభిమాన సంఘాలు సేవలు విస్తృతం చేయాలి



**శ్రీకాకుళం టౌన్, ఆగస్టు 9(వార్త):** సినీనటుల అభిమాన సంఘాలు అభిమానం పేరిట చేస్తున్న సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయని, భవిష్యత్‌లో ఈ సేవలు మరింత విస్తతం చేయాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. సినీనటుడు సూపర్‌స్టార్ మహేష్‌బాబు పుట్టినరోజును పురస్కరించుకొని నగరంలోని కిన్నెర థియేటర్‌లో జీఎన్‌వి శ్రీకాకుళం జిల్లా మహేష్‌బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పుట్టినరోజు వేడుకలు, రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. మహేష్‌బాబు పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందదాయకమన్నారు. జిల్లాలో రక్తం కొరత ఎక్కువగా ఉందని, అభిమాన సంఘాలు, యువత రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మహేష్‌బాబు ఓ విలక్షణమైన నటుడు అని, వివాదరహితుడని కొనియాడారు. ఇప్పటికే ఎన్నో సందేశాత్మక చిత్రాలను ప్రేక్షకులకు అందించారన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన అభిమానులకు మెడల్స్ అందించి అభినందించారు. ముందుగా థియేటర్ ఆవరణలో కేక్ కట్ చేసి అభిమానులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత జిల్లా అధ్యక్షులు మెండ దాసునాయుడు, దుంగ భాస్కర్, బస్వా నాని, శ్రీకాకుళం జిల్లా మహేష్‌బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బస్వా రాజేష్‌రెడ్డి, ఉపాధ్యాక్షులు ఎస్ సురేష్, సెక్రటరీ సరపయ్య, జాయింట్ సెక్రటరీ మహేష్‌బాబు, ట్రెజరర్ ఎం శేషాద్రి, బ్లడ్‌బ్యాంకు మణికంఠ, మురళీ, రాజు, విశ్వనాథరెడ్డి, రాఖీ, లక్ష్మీకాంత్, చందు, రాముయాదవ్, డాడీ (మాస్టారు), శ్రీను, పి. సాయివరుణ్, సాయి, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ శ్రీకాకుళంలో భాగస్వాములు కావాలి

రాష్ట్రంలోని గొప్ప మోడల్ శ్రీకాకుళం నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగ్య స్వామి కావాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ సూచించారు. నగరంలోని కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం కార్పొరేషన్ అధికారులు, కాంట్రాక్టర్లతో ఎమ్మెల్యే శంకర్ సంక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ నగరంలో కాలువలు, రోడ్లు, పార్కులను నిర్మించి ప్రజలకు త్వరితగతిన అందజేయాలని సూచించారు. ఇప్పటివరకు నగరంలో దాదాపుగా 88 పనులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ప్రాధాన్యతా క్రమంలో పనులు పూర్తి చేయాలని సూచించారు. పనులు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని చెప్పారు. నగరంలోని అనేక డివిజన్లో మౌలిక సదుపాయాలు కొరత వెంటాడుతోందని చెప్పారు. డివిజన్ పరిధిలో పారిశుధ్య పనులను ప్రతిరోజు పర్యవేక్షించాలని ప్రజారోగ్యంపై పూర్తిస్థాయిలో దృష్టి సాధించాలని చెప్పారు. అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయం చేసుకొని పనులు పూర్తి చేయాలని చెప్పారు. ప్రాథమిక క్రమంలో పండ్లు చేపడుతూ ప్రజల అవసరాలను తీర్చే విధంగా పనులు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ చల్లా ఓబులేషు, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివాసీల హక్కులను పరిరక్షిస్తాం

ఆదివాసీల హక్కులను పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని సీతంపేట ఐటీడీఏ నిర్వహిస్తున్న వేడుకలకు పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆహ్వానం మేరకు శుక్రవారం ఆ వేడుకల్లో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొని మాట్లాడారు. గత వైసీపీ పాలనలో రాజ్యాంగ ఫలాలకు ఆదివాసీలు ఆమడ దూరంలో ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆదివాసీల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు.



## నీరు వృథా

**సంతబొమ్మాళి, ఆగస్టు 9 (వార్త):** పంచాయతీలో సరఫరా చేస్తున్న నీటి కుళాయిలకు ఉన్న ట్యాప్‌లు పాడవడంతో నీరు వృథాగా పోతోంది. దీనిపై పలువురు పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకున నాథుడే కరువయ్యారు. కొందరు గ్రామస్థులు కుళాయిలకు ట్యాప్‌లు పెట్టినప్పటికీ మరికొన్ని వీధుల్లో ట్యాపుల నుంచి నీరు వృథాగానే పోతోంది. ఇకపైనా పంచాయతీ అధికారులు స్పందించి ఈ నీటి వృథాను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఎదుట
## వైసీపీ నాయకుల నిరసన



**హిరమండలం, ఆగస్టు9 (వార్త):** విజయవాడలో రాజ్యాంగ రూప శిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంపై దాడి చేయటం హేయమైన చర్యని మండల వైసీపి అధ్యక్షుడు మీసాల వెంకటరామకృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం న్యూబేరేజ్ సెంటర్‌లో విగ్రహం ఎదుట వైసీపి నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరామకృష్ణ మాట్లాడుతూ డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహంపై దాడి చేయటం చాలా దారుణమన్నారు. దాడికి దిగిన వారిని గుర్తించి తక్షణమే వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు అంధవరపు వెంకటసురేష్, ఉప ఎంపీపీ ప్రతినిధి వంగపల్లి లక్ష్మీనారాయణ, కొండరాగోలు, ఎంఎల్‌పురం సర్పంచ్‌లు మూకళ్ల చిన్నయ్య, వంజరాపు చిరంజీవి, వంజరాపు జ్యోతి,నక్క ఆనందరావు, పొట్నూరు సింహాచలం, మీసాల రామారావు, పతివాడ వెంకటరమణ, అప్పలనాయుడు ఉన్నారు.

## ఘనంగా మహేష్ బాబు జన్మదిన వేడుకలు

**ఇచ్ఛాపురం, ఆగస్టు 9(వార్త):** ప్రిన్స్ మహేష్ బాబు జన్మదినాన్ని ఇచ్ఛాపురం ఎం బి ఆఫీషియల్ సభ్యులు సీనియర్ సూపర్ స్టార్ క్రిష్ణ అభిమాని సింహాద్రి చింతామణి ఆచారి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అనాథలకు ఆహార పొట్లాలు, వాటర్ బాటిల్స్ అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్స్ రమేష్, ప్రిన్స్ మణి, ప్రిన్స్ సాయి, ప్రిన్స్ జగన్ పండిత్, ప్రిన్స్ రవి, ప్రిన్సెస్ హానీ పాప పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

**కొత్తూరు, ఆగస్టు 9 (వార్త):** కొత్తూరు లోని స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక సాధన సమితి సమావేశం జరిగింది. ఎస్సీ ఎస్టీ వర్గీకరణకు రాష్ట్రాలకు అధికారం కట్టబెట్టిన సుప్రీంకోర్టు సెవెన్ బెంచి తీర్పు రాజ్యాంగ విరుద్ధమని,తద్వారా ఎస్సీ కులాలు విచ్ఛిన్నం చేసి రాజకీయ ప్రయోజనం పొందాలని పాలకులు వ్యవహరించడాన్ని వర్గీకరణ వ్యతిరేక సాధన సమితి తీవ్రంగా తప్పు పట్టింది. ఎస్సీలకు ఇచ్చిన 15 శాతం రిజర్వేషన్లను ప్రతీ ఎస్సీ ఉపకలాలుకు సమాన అవకాశాలు అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి ప్రయోజనం చేకూరనున్నదని సాధన సమితి నాయకులు అన్నారు . సమావేశంలో టొంపల తిరుపతిరావు, వడమ శ్రీను, దండు ప్రకాశరావు, పడాల నాగభూషణం,బొడ్డేపల్లి కృష్ణారావు,సల్ల మన్మదరావు, తదితరులు తెలిపారు.. అనంతరం తాత్కాలిక అడహాక్ కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బొడ్డేపల్లి కృష్ణారావు, అధ్యక్షుడిగా టొంపల తిరుపతిరావుతో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

## మహాత్మాగాంధీ విగ్రహావిష్కరణ

**ఆముదాలవలస, ఆగస్టు9(వార్త):** నిమ్మతొర్లువాడ ఉన్నత పాఠశాల ఆవరణంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. గ్రామానికి చెందిన ఆడపా శివరాం మాస్టారు తన తల్లిదండ్రులు సూర్యనారాయణ, ఈశ్వరమ్మ జ్ఞాపకార్థం విగ్రహాన్ని ఏర్పాటు చేయగా, మాజీ మండల ఉపాధ్యక్షుడు వండాన ఉదయ్ కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి సోమరాజు తేజేశ్వరరావు, విద్యా కమిటీ ఛైర్మన్ తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు తులసి బాయ్ ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.